Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 117 | Tuesday 08.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 117 | మంగళవారం 08. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

## అరకు ప్రాంతంసరిగా... ఉపయోగించుకోవాలి : పవన్ కల్యాణ్


అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
డుంబ్రిగూడలో అడవితల్లి బాట కార్యక్రమం
అడవితల్లిని నమ్ముకుంటే అన్నం పెడుతుందని వెల్లడి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరకు అభివృద్ధికి నడుం బిగించారు. పవన్ సోమవారం అల్లూరి జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవి తల్లిని నమ్ముకుంటే అన్నం పెడుతుందని, నీడనిస్తుందని అన్నారు. అరకు ఒక అద్భుతమైన ప్రాంతమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి మిగతా 2 లో

## డైట్ కంట్రోల్‌చేస్తే ఆరోగ్య సమస్యలు... దరిచేరవు

వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ తప్పనిసరి అని వెల్లడి
ప్రజలు ప్రతి రోజు అరగంట వ్యాయామం చేయాలని సూచన
వీలైతే ప్రాణాయామం కూడా చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైద్యం, ఆరోగ్యం, ఆహారం అంశంపై సీఎం చంద్రబాబు నేడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక వ్యాధులు మన ఆహారపు అలవాట్ల కారణంగానే వస్తుంటాయని వెల్లడించారు. చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అదెలాగో కూడా చంద్రబాబు వివరించారు. "నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో ఉప్పు నెలకు 600 గ్రాములు మాత్రమే వాడాలి. వంట నూనె కూడా నెలకు 2 లీటర్లు మాత్రమే వాడాలి. చక్కెర కూడా నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది. సమతుల్యమైన డైట్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా... ఉప్పు, వంట నూనె, చక్కెర తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు. ప్రతి రోజు అరగంట పాటు వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నా. వీలైతే ప్రాణాయామం చేయాలని పిలుపునిస్తున్నా. ఇటీవల రూపొందించిన న్యూట్రిఫుల్ యాప్ కు స్కోచ్ అవార్డు లభించింది. ఈ యాప్ ను 4 లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు" అని వివరించారు. కాగా, రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, పలు రకాల జబ్బులపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చంద్రబాబు వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ప్రతి మిగతా 2 లో

## రాష్ట్రంలో నిలిచిన... వైద్య సేవలు..

సర్కార్‌పై షర్మిల ఫైర్



విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :
ఏపీలో సోమవారం నుంచి నెట్వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిచిపోవడంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాకా చూశారని ఫైర్ అయ్యారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీగా మారిందంటూ విమర్శలు గుప్పించారు.

**షర్మిల వ్యాఖ్యలు ఇవే :**
పేరుకు రైజింగ్ స్టేట్.. కానీ వైద్య సేవలకు దిక్కులేదంటూ వ్యాఖ్యలు చేశారు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా మిగతా 2 లో

## అమెరికా సుంకాల ప్రభావం... తాత్కాలికమే : మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఏపీలోని ఆక్వారంగంపై కూడా పడింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడు స్పందించారు. ఆక్వా రంగంపై అమెరికా టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నేడు కీలక సమావేశం జరిగింది. ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారులు, అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అమెరికా సుంకాలు, ఆక్వా రంగానికి ఇ మిగతా 2 లో

## హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు జూన్ 10నాటికి... పూర్తి చేస్తాం



ఉరవకొండ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఉరవకొండ - అనంతపురం మెయిన్ రోడ్డులో ఉరవకొం డ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద హంద్రీ నీవా ప్రధాన కాలువ వెడల్పు పనులన మిగతా 2 లో

## మీ కోసం అహర్నిశలు... శ్రమిస్తా : మంత్రి

మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు...
మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం
పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేశ్
ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మంత్రి



మంగళగిరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :
మంగళగిరిని దేశంలోనే అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని, నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రజల సహకారం అవసరమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా మిగతా 2 లో

## చావును రాజకీయం చేసేందుకు... వస్తున్నాడు : సునీత

తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు...
హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది
రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య
లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

రాప్తాడు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ నేడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే, మిగతా 2 లో



## ఓరి నాయనా.. ఎండలు మండుతుంటే.. ఈ వర్షాలు ఏందిరా..?

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వేసవి కాలం.. ఎండలు మండిపోతున్నాయి. అలాంటి వేళ ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమ వారం ఒక్కసారిగా వాతావరణం మారిపో యింది. రెడ్డిగూడెం, మైలవరం, తిరువూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఈదురు గాలులు వీచాయి. వీటికి తోడు భారీ వర్షం కురిసింది. దీంతో ఆ యా ప్రాంతాల్లోని మామిడి తోటల్లోని కాయలు నెల రాలిపోయాయి. దీంతో మామిడి పంటకు అపార నష్టం వాటిల్లింది. ఈ మిగతా 2 లో



# సంపాదకీయం

## ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా..?

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది. టారిఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది. నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు. న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు. ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్‌ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్‌లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు. రియాల్ పతనం వల్ల ఇరాన్‌లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

## మీ కోసం అహర్నిశలు...

తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది ఎన్నో ఏళ్ల కల అని అన్నారు. గతంలో జిరాక్స్ కాగితాలకే వేలకు వేలు ఖర్చు అయ్యేవని, ఇప్పుడు ఆ కష్టం తీరిందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఇంటి పట్టాలు ఇస్తున్నామని తెలిపారు. మూడు రకాల భూములు ఉండగా, తొలి విడతలో 3 వేల మందికి పట్టాలు అందిస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో అటవీ, ఇరిగేషన్ భూముల్లో నివసించేవారికి పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 3 వేల మందికి బట్టలు పెట్టి మరీ అయిదు రోజులపాటు నిలబడి పట్టాలు ఇస్తున్నానని, ఇది ప్రజల మీద తనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని లోకేశ్ అన్నారు.

**ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది :**
మంగళగిరిలో పోటీ చేయాలనే నిర్ణయమే నా జీవితాన్ని మార్చింది. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేశాను. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకం ద్వారా ఉచితంగా మందులు అందిస్తున్నాం, మహిళలు స్వంత కాళ్లపై నిలబడేందుకు కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో పాటు మంగళగిరి ప్రీమియర్ లీగ్ కూడా ప్రారంభించాం. పేద ఇళ్లలో జరిగే పెళ్లిళ్లకు బట్టలు పెట్టాం, కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు అందజేశాం, అమెరికా డాక్టర్లతో టెలిమెడిసిన్ సేవలు అందించాం.

**మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు :**
నేను ఓడిపోయినపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టీడీపీ సర్వేలో కూడా కుప్పం కంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక చంద్రబాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91 వేల మెజారిటీతో గెలిచా. మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు, మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహాప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం :**
భారీ మెజారిటీతో గెలిపించినందునే నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చ లేకుండా ఆమోదం తెలుపుతున్నారు. రెండవ కేబినెట్ సమావేశంలోనే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి వచ్చింది. ఈ నెల 13న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నాం.

## అమెరికా సుంకాల ప్రభావం...

చర్చించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని తిరిగి గాడిన పెట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఆక్వా ఉత్పత్తులను సద్వినియోగం చేసుకుందాం అని సాగుదారులకు పిలుపునిచ్చారు. రైతులు, సీడ్స్ ఉత్పత్తిదారులు, నిపుణులు, ఫీడ్ తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

## ఓరి నాయనా.. ఎండలు మండుతుంటే..

నేపథ్యంలో మామిడి రైతులతోపాటు వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈదురుగాలుల ధాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాంతాల్లో సైతం ఈదురు గాలులు వీచడంతో.. థర్మల్ కేంద్రంలో బూడిద ఆయా ప్రాంతాల్లో ఎగిసిపడింది. దీంతో ఆ పరిసర ప్రాంతాలన్నీ ఈ బూడిదతో నిండిపోయాయి. మరోవైపు రాబోయే మూడు గంటల్లో ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షం పడే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సోమవారం వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో చెట్లు కింద నిలబడ వద్దని ప్రజలకు ఆయన సూచించారు. అలాగే అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన స్పష్టం చేశారు.

## అరకు ప్రాంతంసరిగా...




సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన ప్రజల జీవనశైలిని మెరుగుపరచాలని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు కావాలని కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి రూ.49 కోట్లు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రహదారులకు రూ.92 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. పవన్ తన పర్యటనలో భాగంగా పెదపాడు గ్రామంలో గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు


ఏలూరు : అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు. ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది. అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది. యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు. ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

## వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా..?

పాట్నా : ఎన్డీఏలోవక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారంలోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. కానీ బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## డైట్ కంట్రోల్‌చేస్తే ఆరోగ్య సమస్యలు...



నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకలు ఉండే ఆసుపత్రులు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ సర్వే సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధుల వంటి సమస్యలు కొన్ని చోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో అధికంగా హైపర్ టెన్షన్ కనిపిస్తోందని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల కొన్ని జిల్లాల్లో మధుమేహం ఎక్కువగా ఉందని వెల్లడించారు.

## హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు...

సోమవారం నీటిపారుదల శాఖ అధికారులు వెంటరాగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువ విస్తరణ చేయాలని గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పించారని, హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంచాలని 2014- 19 లో 40 శాతం పనులు పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లల్లో తట్టెడు మట్టి తీయలేదని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు జరిగాయని, ఎత్తున నిధులు పోలవరం మినహా ఏ ప్రాజెక్టుకి కేటాయించలేదని, కేవలం కేటాయింపులతో చేతులు దులుపు కోకుండా పనులు కూడా వెంటనే ప్రారంభించామని చెప్పారు. అనంతపురం జిల్లాలో 82 కిలోమీటర్ల కాలువలో 12 కిలోమీటర్లు ఇప్పటికే పూర్తయిందని, 20 ఏళ్లు జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యం కాగా కాలువ వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కనీసం గత ప్రభుత్వం కాలువపై కంపచెట్లు తొలగించలేదని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారని, జూన్ 10వ తేదీకి రెండు నెలల వ్యవధి ఉందని, ఇన్నిసార్లు గెలిపించిన ఉరవకొండ ప్రజలు, జిల్లా జనానికి రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని చెప్పారు. ప్రతిపక్షం ఎక్కడా కాలువ మీద రాలేదు.. సలహాలు ఇవ్వలేదు.. గత ప్రభుత్వంలో లైనింగ్ కి టెండర్ పిలిచారు.. ఆ రోజు ఒక్కరూ నోరు మెదపలేదు.. పదవి పోతుందని భయం. గత ముఖ్యమంత్రి జగన్ గతంలో ఉరవకొండకి వచ్చి దీక్ష చేసి మూడు నెలల్లో హంద్రీ పనులు ప్రారంభిస్తాం అన్నారు.. ప్రభుత్వం వచ్చాక మర్చిపోయారు.. మేము కమిట్ మెంట్ తో పనులు చేస్తున్నామని మంత్రి కేశవ్ వివరించారు . గత ప్రభుత్వానికి మాకు తేడా చాలా ఉందని, ముఖ్యమంత్రికి అనంత జిల్లాపై ప్రేమ ఉందని చెప్పడానికి ఈ పనులే నిదర్శనమన్నారు. రేయింబవుళ్ళు ఈ జిల్లా ప్రజల కోసమే పనిచేస్తున్నామని, వచ్చే సీజన్ కి కనీసం 8, 9 మోటార్లు వాడే విధంగా పనులు చేస్తామన్నారు. సీఎం 12 మోటార్లు ఆడాలని లక్ష్యంగా చెప్పారని, మాల్యాల నుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తి అయితే 3,800 క్యూసెక్కుల నీరు తీసుకురావడం లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు శుక్రవారం వచ్చిందంటే నాయకులు ఏ పోలీస్ స్టేషన్ నుంచి ఎవరు వస్తారో అని భయపడేవారని, కానీ ఓటమి వచ్చిన తర్వాత శుక్రవారం వస్తే ఏ బ్యాంకు అధికారి ఫోన్ చేస్తాడు అని భయంగా ఉందన్నారు. అనంతపురం జిల్లాలో జరగని లైనింగ్ పై అనంతపురం నేతలు ఆందోళన చేయడం విడ్డురంగా ఉందని, సత్యసాయి జిల్లాలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని అక్కడ కొందరు లైనింగ్ కావాలని అడుగుతున్నారని మంత్రి కేశవ్ చెప్పారు.

## రాష్ట్రంలో నిలిచిన...

సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే ఆరోగ్యశ్రీపై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతోందన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా అంటూ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందన్నారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని అన్నారు. వైద్య సేవలను విస్తృత పరుస్తామని వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని అన్నారు. ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని తెలుసుకోవాలన్నారు. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

**వైద్య సేవలు బంద్ :**
సుమారు రూ.3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, తమ బకాయిలు చెల్లించాలంటూ నెట్వర్క్ ఆస్పత్రుల యాజమాన్యం డిమాండ్ చేస్తూ నేటి నుంచి వైద్య సేవలను నిలిపివేయాలని నిర్ణయించారు. బకాయిల చెల్లింపులపై వివిధ దశల్లో ఆందోళనలు చేపట్టినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతోనే గత్యంతరం లేని పరిస్థితుల్లో సేవలను నిలిపివేయాల్సి వస్తోందని ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ వెల్లడించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం సుమారు 2500 కోట్ల రూపాయల వరకు బకాయిలు పెట్టిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## చావును రాజకీయం చేసేందుకు...

మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడని... ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి తమకు ఉందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నారని సునీత మండిపడ్డారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని ఆమె చెప్పారు. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్ కు సునీత సూచించారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని జగన్ పై మండిపడ్డారు. వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని అన్నారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే... రాప్తాడు ఇంఛార్జీగా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.

## భారతీయ జనతాపార్టీ ....
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 07: కుప్పం నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుప్పం నియోజకవర్గం లో ఘనంగా జరుపబడింది. ప్రజలందరూ స్వీట్లు పంచుకున్నారు, టపాకాయలు పెల్చి సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా మల్లనూరు శాంతిపురము మండలాల్లో కూడా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు దీనికి ముఖ్య అతిథిగా



జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్. తులసినాథ్ మండల అధ్యక్షుడు వడివేలు, గుడిపల్లి మండల అధ్యక్షులు, రామచంద్రుడు శాంతిపురం మండల, అధ్యక్షుడు గజేంద్ర,కాశీనాథ్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ కాశీనాథ్ అసెంబ్లీ కన్వీనర్ శివశంకర్..కుప్పం ప్రధాన కార్యదర్శులు కె.ఆర్. శ్రీహరి,శ్రీధర్ ఇతర కార్యకర్తలు బిజెపి నాయకులు,సీనియర్ నాయకులు వసంత్ కలెయ్య రాఘవ,వసంత పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామి కి సూర్య కిరణాలు తాకడంతో .....
## ఆశ్చర్యంలో అర్చకులు రామచంద్ర రావు....



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 07: సోమవారం.. ఉదయం. శ్రీచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఒక అపూర్వ ... అద్భుత దైవలీల, ఆవిష్కరించింది. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు శ్రీచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర రావు స్వామివారికి అభిషేకం నిర్వహించి అలంకారం చేస్తుండ గా సూర్యకిరణాలు స్వామి వారి పాదాల కు ప్రసరించడంతో అర్చకులు ఆశ్చర్యంతో భక్తి భావంతో పులకించి పోయారు. సాక్షాత్తు స్వామి వారు పాదాలకు ఆ సూర్యభగవానుడు కిరణాలు తాకడం గొప్ప విశేషమని భక్తులు భావిస్తున్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం
### -ఆరోగ్యం ఆరోగ్యానికి మించిన సంపదలేదు




కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 07: ఆరోగ్యమే మహాభాగ్యమని.. ఆరోగ్యానికి మించిన సంపద ఏది లేదని వైద్యాధికారిణి జానకిరావు అన్నారు.చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యానికి తీసు కోవలసిన జాగ్రత్తలు.వ్యాధులు నివారణ చర్యలు చికిత్సలు తదితర వాటి గురించి సమగ్రంగా వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరు వ్యాయామం. సమతుల్య ఆహారం అలవాట్లు పాటించాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



బుచ్చినాయుడు కండ్రిగ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్07: కల్యాణోత్సవానికి ఆలయ ప్రాంగణం బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని తలారివెట్టు గ్రామ శ్రీ సీత సమేత కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఆదివారం సాయంత్రం సీతారాముల వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. అందుకు ఆలయ ప్రాంగణం ముస్తాబయింది. ఆ మేరకు ఆలయ తలారివెట్టు గ్రామ కలసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన వేదిక వద్ద కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే దశగా ఏర్పాట్లను చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రవి, మునేంద్రయ్య, నాగేశ్వరావు, సిద్దులయ్య, చెంగయ్య, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన.....
## కడా పిడి వికాస్ మరమ్మత్ అర్జీలు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07: కుప్పం పట్టణం ధోని ఎంపీడీవో కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పంతొమ్మిది మంది సమస్యలు పరిష్కరిం చాలని అర్జీల రూపంలో వినతి పత్రాలు అందజేసినట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. అత్యధికంగా రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 12 మంది ఫిర్యా దు చేయగా ప్రజా సమస్యల పరిష్కార వేది కలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరి ష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు కడా పీడీ వికాస్ మరమ్మత్ తెలిపారు.

## నూతన బోరుబావిని ప్రారంభించిన.....
# గవర్నమెంట్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 07: కుప్పం పట్టణంలోని, 19వ వార్డులో సోమవారం గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా నూతన బోరుబావిని ఓపెనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజకుమార్,రెస్కో ఎండి సోమశేఖర్, ఏడి,ఏఈ,మున్సిపల్ ఏఈ,మున్సిపల్ కౌన్సిలర్,ఫ్లోర్ లీడర్ జిమ్ దాము మైనార్టీ అధ్యక్షుడు జాకీర్,కౌన్సిలర్లు ఎం ఆర్ సురేష్,సోము,సురేష్ నాయుడు,తెలుగు దేశం నాయకులు మాజీసర్పంచ్ గోపీనాథ్, జై రామ్ నాయుడు,కాణిపాకం వెంకటేష్, పూలమంజు,బాలాజీ,రాధమ్మ,జమీర్, ఎక్స్ ఎంపీడీవో వెంకటప్ప,తదుపరి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు గర్వించేలా అభివృద్ధిని పరిచయం చేస్తా
## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07: అన్నమయ్య జిల్లా పీలేరు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానేత్రాగునీరు, విద్యుత్ సబ్ స్టేషన్ లు,సి సి రోడ్లు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మౌలిక సదు పాయాలతో పాటు పీలేరు పట్టణంలో4 కోట్ల పది లక్షల రూపాయల వ్యయంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నాయ కులు భూములు ఆక్రమించు కోవడం, అమ్ముకోవడం తప్ప చేసిందేమీ లేదని అభివృద్ధి శూన్యమని అన్నారు.పీలేరు పట్టణంలోని ఈద్గా ఆవరణలో 20 లక్ష లతో సి సి రోడ్లు, ఎన్టీఆర్ కాలనీలో 40 లక్షలతో సిసి రోడ్లు,త్రాగునీటి బోరు వేయడం,గూడరేవుపల్లి గ్రామం పుట్టా వాండ్లపల్లి దగ్గర 5, ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ 33 /11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి శ్రేణులు సంబంధిత అధికారులతో ప్రారంభించి శ్రీకారం చుట్టారు.నియోజకవర్గ ప్రజలు గర్వించేలా అభివృద్ధి పనులు చేప డతానని అవకాశమొస్తే అది ప్రజల కోసమే ఉపయోగిస్తానని నియోజకవర్గంలో అర్హు లైన ప్రతి ఒక్కరికిమూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.పార్టీ కోసం కష్టపడిన వారందరికి ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుం దని ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మదనపల్లి రోడ్డు మార్గం లోని ఈద్గా ఆవరణలో



20 లక్షలవ్యయం తో సిసి రోడ్లు వేసి పనులు పూర్తి చేసు కున్న సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భం గా ముస్లిం సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముస్లిం సోద రులు ఐక్యంగా ఉండి నాకు సహాయ సహ కారాలు అందించి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి నందుకు ధన్యవాదాలు తెలి పారు. పీలేరు పట్టణంలోనే కాదు నియో జకవర్గంలో ముస్లిం సోదరులకు అందరికీ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఆయన అన్నారు. పలువురు ముస్లిం మత పెద్దలు, కూటమి శ్రేణులు ఆయనకు శాలు వాలతో ఘనంగా సత్కరించారు.

# ఏపీఐఐసీకి ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదు
## ఇరుగుళం సమావేశంలో పలు రైతులు ఏకగ్రీవ తీర్మానం



సత్యవేడు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 07: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరు గుళం, కొల్లడం,పెద్దఈటిపాకం, రాళ్లకుప్పం గ్రామాల్లో ఏపీఐఐసీ ద్వారా సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను మానుకోవాల ని పలువురు రైతులు కోరారు.ఈ ప్రాంతం లో రెండో విడత భూసేకరణకు సంబం ధించి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం ఇరుగుళం గ్రామం లో పలువురు రైతులు సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా రైతు విజయ శంకర రెడ్డి,బాలసుందరం రెడ్డి, మాట్లాడు తూ ఏపీఐఐసీకి ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదన్నారు.గతంలో ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు సమయంలోనే పారిశ్రా మిక వాడకు భూములు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయలేదన్నారు.ఈ నేపథ్యంలో 2007లో మొదటి దశ భూ సేకరణ సందర్భంగా ఇరుగుళం, కొల్లడం, పెద్ద ఈటిపాకం తదితర గ్రామాల్లోని రైతులు భూములు ఇవ్వకపోవడాన్ని వారు గుర్తు చేశారు.దీనిపై అనేక పోరాటాలు, ఆందోళనలో కూడా చేయడం జరిగింది అన్నారు.దీంతోపాటు మొదటి దశ భూసే కరించి మినహాయించాలని అప్పట్లోనే రైతులు పలువురు కోర్టును కూడా ఆశ్ర యించినట్టు గుర్తు చేశారు.పైగా ప్రస్తుతం భూముల విపరీతంగా పెరగడంతో ఏపీ ఐఐసీకి భూములు ఇవ్వడానికి ఎవరు ముందుకు వచ్చే ప్రసక్తే లేదన్నారు.ఒక ఇరుగుళం గ్రామంలోని దాదాపు 1100 ఎకరాల వరకు ఉన్నట్టు వారి వివరించారు. బలవంతపు భూసేకరణ చేపడితే రైతు లందరూ ప్రతిఘటించడం జరుగుతుంద న్నారు. అందువల్ల ఈ ప్రాంతంలో భూసేక రణను ఆపాలన్నారు.పైగా ఇప్పటికేప్రత్యేక ఆర్థిక మండలిలో ఇంకా 40 శాతంభూము లు ఖాళీగా ఉండగా మళ్లీ మూసాకన్ ఎందుకని వారు ప్రశ్నించారు.ఈ మేరకు రైతులు పలువురు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.ఇక్కడ రైతుల అభిప్రాయా లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు.ఈ సమావేశంలో రైతులు శ్రీరామచంద్ర రెడ్డి,నిరంజన్ రెడ్డి,సుశీల్ కుమార్ రెడ్డి,మునిచంద్రారెడ్డి,ప్రతాపరెడ్డి, శ్రీధర్ రెడ్డి,రవి రెడ్డి,మురళినాయుడు, రజనీకాంత్, రాజేష్,మనోజ్, ధనంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి బాసటగా....
## చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ....

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.కృతజ్ఞతలు తెలిపిన బాదిత కుటుంబం



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07: చిత్తూరు జిల్లా,గంగాధర నెల్లూరు నియోజకవర్గం,పెనుమూరు మండలం, చిన్న కలికిరి పంచాయతీ,చిన్న కలికిరి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ భూత కన్వీనర్ ఆర్ చిట్టికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు బాసటగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన 1,86,210 రూపాయల చెక్కును, సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో అందించి, బాధితుడికి అండగా నిలిచారు. పార్టీ బలోపేతానికి పనిచేయడంతో పాటు, ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ.., బాధ్యతతో సేవ చేసే నాయకులు, కార్య కర్తలకు అటు పార్టీ..,ఇటు ప్రభుత్వం చేయూతనివ్వడంలో వెనకాడదన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్య మన్నారాయన.ఈ సందర్భంగా టిడిపి భూత్ కన్వీనర్ ఆర్.చిట్టి .. చుడా ఛైర్ప ర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్ల మెంటు జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప, పెను మూరు మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, టిడిపి యాదవ సాధికార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ అశోక్, చిన్న కలికిరి మాజీ సర్పంచ్ భాస్కర్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుర్రప్ప నాయుడు తదితరులతో కలిసి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును,వారు పుష్ప గుచ్చాలం దించి,దుస్సాలవాతో ఘనంగా సత్కరించారు.

## పి ఇ ఎస్ ఆసుపత్రిలో .....
## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07: ప్రపంచ ఆరోగ్య దినోత్సవమును పురస్క రించుకొని కుప్పం లోని పి ఇ ఎస్ ఆసుపత్రి లో ప్రజలకు అవగాహన కార్యక్రమము నర్సింగ్ వైద్య కళాశాల విద్యార్థులచే నిర్వహించారు. “ఆరోగ్యకరమైనఆరంభం– ఆశాజనకభవిష్యత్తు” అనే నినాదంతో మాత శిశు ఆరోగ్య సంరక్షణను ప్రధాన అంశంగా ప్రసూతి – నవజాత శిశు మరణా ల నివారణ చర్యలపట్ల అవగాహన పెంచు తూ తల్లుల మాన సిక ఆరోగ్యాన్ని పెంచే దిశగా ప్రోత్సహం,గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, తల్లి బిడ్డ ఆరోగ్యకర భవి ష్యత్తు కోసం తీసుకోవలసిన చర్యలు, అలాగే ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండ డంకోసం




తీసుకో వలసిన ఆహారం, పాటించవలసిన ఆరోగ్య సూత్రాలను ప్రజలకు ప్రదర్శన పరంగా తెలి యజేసారు. అలాగే ప్రతి ఒక్కరు బలవర్ధక మైన ఆహారం తీసుకోవాలని తెలియజే సారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా?ర్యాలీసుబ్బారావు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా?అభిరామి, ప్రసూతి విభాగాధిపతి డా? ప్రదీప్, వైస్ ప్రిన్సిపాల్ డా? డేనియల్ అరుణ్ కుమార్, సి హెచ్ ఎన్ విభాగాధిపతి సుభా వెల్విజి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా? మెల్విన్ డేవిడ్, అసోసియేట్ ప్రొఫెసర్లు శ్రీదేవి,పవిత్ర, దివ్యశ్రీ గార్లు, అధ్యాపకులు రామకృష్ణ, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి, హత్యలు, కుట్రలు ఇదే జగన్ నీచ రాజకీయం



శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు విమర్శ ఐదేళ్ల వైఎస్ఆర్సిపి గత పాలనలో రాష్ట్రంలో సాగిన అరాచకం అవినీతి హింసాత్మక రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు భరించలేక ఛీ కొట్టారని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు విమర్శించారు. ఈ మేరకైనా ఓ ప్రకటన మీడియాకు విడుదల చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. ప్రజల ప్రశాంతత జగన్ రెడ్డి లాంటి ఫ్యాక్షనిస్టుకు నచ్చక రాష్ట్రంలో ఏదో ఒక కళ్ళజోడు సృష్టించాలని కుట్రలు కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. 37ని రాజకీయంగా వాడుకొని పార్టీని స్థాపించిన వ్యక్తి ఇప్పుడు శవాల మీదే తన రాజకీయ జీవితం నిలబెట్టుకోవాలనుకుంటున్నాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శవ రాజకీయాలు చేయడంలో జగన్ దిట్ట అని అన్నారు. గతంలో రాప్తాడు నియోజకవర్గం లోని ఆరు మండలంలో తోపుదుర్తి సోదరులు సాగించిన అరాచకాలు దౌర్జన్యాలకు బలైన బాధిత కుటుంబాలు అనేకంగా ఉన్నాయని వారందరినీ జగన్ పరామర్శించాలని అన్నారు. యథా లీడర్ తథా కేడర్ అన్నట్టు జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను ఆదర్శంగా తీసుకుని వైసీపీ గుంట నక్కలు హద్దులేకుండా అరాచకాలు చేయడంలో ఆరితేరారన్నారు. గత ఐదేళ్లు అధికారం మతంతో కొల్లగొట్టిన దొంగ డబ్బుతో గుంటూరు నక్కలు కన్ను మిన్ను కాకుండా విర్రవీగుతున్నారన్నారు. పాపిరెడ్డిపల్లి లో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణకి నీచ రాజకీయ రంగు పులిమి అవసాన దశలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించుకోవాలని చూస్తు న్నావా జగన్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. దిగజారుడు రాజకీయాల్లో జగన్ మాస్టర్ డిగ్రీ చేశాడని లింగమయ్య హత్య రాజకీయాలు, పార్టీలు, కులాలకు సంబంధం లేదని అన్నారు. వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే దాన్ని రాజకీయం చేస్తూ జగన్ పబ్బం గడుపు కోవాలని చూస్తున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న రాయలసీమలో మళ్లీ రక్త చరిత్ర మొదలుపెట్టడానికి వస్తున్నవా జగన్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. జగన్ అధికార దాహం తీర్చుకోవడానికి ప్రశాం తంగా ఉన్న జిల్లాలో అరాచకం సృష్టించ డానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ ఎక్కడ కాలు మోపితే అక్కడ ఫ్యాక్షన్ భూతం మళ్ళీ బుసలు కొడుతుందని తెలిపారు. తోపుదుర్తి అడ్డుకున్న ఓబీసీ ఎస్ఐపై దౌర్జన్యం చేశారని చెప్పారు. ఆ జిల్లాలో 45 మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర వైసిపితని ఒక లింగమయ్య కుటుంబాన్ని కాదు తోపుదుర్తి సోదరులు వల్ల బలైపోయిన బాధితులు అందరిని జగన్ రెడ్డి పరామర్శించి వారిని ఓదార్చాలన్నారు. అనంతపురం జిల్లా లో హత్య రాజకీయాలు తప్ప జగన్ రెడ్డి ఏమి చేశాడో సమాధానం చెప్పాలని, ఆ తర్వాతే జిల్లాలో అడుగు పెట్టాలని స్పష్టం చేశారు. వైసిపి హయాంలో తోపుదుర్తి సోదరులు తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారంటూ ఫేస్బుక్లో ఇటీవల పోస్టులు పెట్టిన యువ కుడు రైలు పట్టాలపై శవమైతేలాడన్నారు. అతని కుటుంబాన్ని కూడా జగన్ పరామ ర్శించాలని కోరారు. జాకిబ్ అనే బ్రాండ్ తో బట్టలు తయారు చేసే పేజ్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీ రాష్ట్రం నుండి ఎందుకు వెళ్లిపోయిందో చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అరాచకాలు సహించలేక జనం ఎలా తరిమికొట్టారో కూడా ప్రజలకు చెప్పాలని కోరారు. వైసిపి గుండాలు జగన్ దరిద్రపు పాలనలో అధికార దుర్వినియోగానికి పాల్పడి గుత్తేదారులను పనులు చే య ి నీ య ి క ి ం డా భయభ్రాంతులకు గురిచేసి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అతని పార్టీ నేతలు బంధువులు అనుచరులు డైరెక్టర్లుగా ఉన్న రాక్రిట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇసుక సిమెంట్ ఇనుము పేరుతో పంచభూతాలను దోచుకుని ప్రజాధనాన్ని అడ్డుగోలుగా దోచారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు జగన్ తెలియజేయాలన్నారు. పరిటాల రవి హత్య వెనుక ఉన్న జగన్ పాత్ర గురించి జనం ఎప్పుడో తెలుసుకున్నారని ఫ్యాక్షన్ రాజకీయాలో ఆరి తేరిన నర రూప రాక్షసుడు జగన్ అని అన్నారు. జగన్ దిక్కుమాలిన పాలనతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎంత నష్టపోయారని ఈ విషయం దేశమంతా తెలుసని అన్నారు. ఆయన హయాంలో పరిశ్రమలు మూతపడ్డాయి యువతకు ఉపాధి అవకాశాలు తగ్గాయని ప్రజల ఆస్తులు దోచుకున్నారని ఇప్పుడు మళ్లీ అదే దారిలో ప్రజలను మభ్యపెట్టి తన రాజకీయ లాభం కోసం హింసన్న రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇకపై జగన్మోహన్నాలను సైన్య స్థితిలో లేరని ప్రజలు నమ్మకాన్ని మళ్లీ సంపాదించాలంటే అరాచకాలు మాని రాష్ట్రానికి ఉపయోగపడే పనులు చేయాలని లేకపోతే ఈసారి నీ రాజకీయ జీవితం మీద తుది తీర్పు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.



## బతికున్నంత కాలం పనిచేయాలి

'అందం కోసం ట్రీట్మెంట్లు తీసుకునే బదులు.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటూ జీవనశైలిలో మార్పులు చేసుకుంటూ ముందుకెళ్లడమే ఉత్తమం.' అంటున్నారు నాటి బాలీవుడ్ సూపర్‌స్టార్ కరీనా కపూర్. తాజాగా ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. కెరీర్, ఆరోగ్యం తదితర అంశాలపై మాట్లాడారు. 'నా దృష్టిలో వయసు అనేది ఓ నంబర్ మాత్రమే. మనసులు ఆరోగ్యంగా ఉంటే, మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారు. వృద్ధాప్యం వల్ల ఎదురయ్యే ఏ సమస్యనైనా అప్పుడు అధిగమించొచ్చు. 75ఏండ్ల వయసులోనూ నేను సెట్స్‌కి వెళ్లగలగాలి. నా మనవరాళ్లను ఎత్తుకోడానికి వంగగలగాలి. బతికున్నంతకాలం పనిచేయాలి. పనిచేస్తూనే వెళ్లిపోవాలి. అదే నేను కోరుకునేది. దానికోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చారు కరీనా.


## ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీకి డేట్ ఫిక్స్.. 'వార్ 2' విడుదల తేదీ ప్రకటించిన హృతిక్ రోషన్





బాలీవుడ్ ఫ్యాన్స్‌తో పాటు నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీకి డేట్ ఫిక్సయింది. ఆయన నటిస్తున్న వార్ 2 సినిమాకు సంబంధించి తాజాగా విడుదల తేదీని ప్రకటించాడు బాలీవుడ్ గ్రీకువీరుడు హృతిక్ రోషన్. హృతిక్ రోషన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం వార్ 2. ఈ సినిమాలో ఎన్టీఆర్ కీలక పాత్రలో నటిస్తుండగా.. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రానికి అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. జాన్ అబ్రహాం, కియారా అద్వానీ కీలక పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. ఎన్టీఆర్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ని ఇప్పటికే కంప్లీట్ చేసుకున్నాడు. అయితే ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించాడు హృతిక్ రోషన్. వార్ 2 సినిమాను ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఆగష్టు 14న విడుదల చేస్తున్నట్లు తెలిపాడు. దీంతో తారక్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

## 'పుష్ప' టైటిల్ కహానీ!



'పుష్ప' ఫ్రాంఛైజీ చిత్రాలు రెండూ భారతీయ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాలు దేశవ్యాప్తంగా రికార్డులను తిరగరాశాయి. పుష్పరాజ్ పాత్ర మాస్ ఆడియెన్స్‌కి బాగా కనెక్ట్ అయింది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాలో హీరోకి పుష్ప అనే పేరు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయం గురించి దర్శకుడు సుకుమార్ ఆసక్తికరమైన వివరాల్ని వెల్లడించారు. తమిళనాడులో జరిగిన ఓ ఈవెంట్‌లో సుకుమార్ మాట్లాడారు. 'పుష్ప' సినిమాలోని హీరో పుష్పరాజ్ పాత్రను నిజమైన గంధపు చెక్కల స్మగ్లర్ నుంచి స్ఫూర్తిపొంది రూపొందించినట్లు చెప్పారు. 'ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఓ వెబ్‌సిరీస్ తీద్దామనుకొని పుష్పరాజ్ అనే స్మగ్లర్‌ను కలిశా. నాకెందుకో ఆ పేరు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. దాంతో అతన్ని ఇంటర్వ్యూ చేశాను. అదే పేరుతో సినిమా తీస్తే బాగుంటుందనిపించింది. సాధారణంగా 'పుష్ప' అనే పేరు మహిళలకు ఉంటుంది..కానీ ఓ స్మగ్లర్ అలాంటి పేరు పెట్టుకోవడం నన్ను ఆకర్షించింది అని సుకుమార్ తెలిపారు. ప్రస్తుతం సుకుమార్ మాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఆ భయం వల్లనే అదుర్స్ 2 చేయడం లేదంటూ ఎన్టీఆర్ ఆసక్తికర కామెంట్స్





యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవలి కాలంలో నిత్యం వార్తలలో నిలుస్తున్నాడు. దేవర సినిమా కోసం జపాన్ వెళ్లిన జూనియర్ అక్కడ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ వారితో సరదాగా గడిపాడు. ఇటీవల బాలీవుడ్ చిత్రం వార్ 2 షూటింగ్ కూడా పూర్తి చేసినట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఎన్టీఆర్ మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ ఈవెంట్‌కి హాజరు అయ్యారు. హైదరాబాద్ లోని శిల్పాకళా వేదికలో మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది చిత్రయూనిట్. ఈ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మ్యాడ్ స్క్వేర్ సినిమాతో పాటు తన సినిమాల గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నవ్వించడం పెద్ద వరం అని చెప్పిన ఎన్టీఆర్.. మనల్ని నవ్వించడానికే కళ్యాణ్ శంకర్ దొరికాడు. ఈ సినిమాలో లడ్డు (విష్ణు )లేకపోతే సినిమా హిట్ అయ్యేది కాదేమో. నార్నె నితిన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ అద్భుత పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. దేవర సినిమాని మీ భుజాలపై వేసి మోసినందుకు థ్యాంక్యూ. దేవర 2 లేదని అనుకున్న వారందరికి కూడా ఓ విషయం చెబుతున్నాను. ఈ సినిమా కచ్చితంగా ఉంటుంది. మధ్యలో ప్రశాంత్ నీల్ రావడం వలన దానికి కాస్త గ్యాప్ ఇచ్చాయి. త్వరలోనే ఒక సినిమా నాగవంశీతో చేయబోతున్నాము. సినిమా స్టార్ట్ చేసినప్పుడు ఫ్యాన్స్ అందరిని హ్యాండిల్ చేయమని వదిలేస్తాను" అని అన్నారు. ఇక అదుర్స్ 2 సినిమా గురించి మాట్లాడుతూ.. కామెడీ పలికించడం యాక్టర్ కి చాలా కష్టమైన పని.అందుకే నేను అదుర్స్-2 చేయడానికి ఆలోచిస్తున్నాను అని అన్నారు. డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన అదుర్స్ చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా సీక్వెల్ గురించి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ చేసిన కామెంట్స్‌తో అభిమానులు ఆలోచనలో పడ్డారు. అదుర్స్ 2 చిత్రం చేస్తారా లేదా అని ముచ్చటించుకుంటున్నారు.

## ఎన్టీఆర్ ఆ వంటకాన్ని అద్భుతంగా చేస్తాడు..నా భార్య సుమ అలాంటిదంటూ రాజీవ్ ఓపెన్ కామెంట్స్

నటుడు, యాంకర్ సుమ భర్త రాజీవ్ కనకాల ఈ మధ్య ఇండస్ట్రీలో అంత యాక్టివ్‌గా కనిపించడం లేదు. అడపాదడపా సినిమాలలో లేదంటే వెబ్ సిరీస్‌లలో కనిపించి సందడి చేస్తున్నాడు. రీసెంట్‌గా ఆయన హోమ్ టౌన్ అనే వెబ్ సిరీస్ చేశాడు. దీనికి సంబంధించి పలు ప్రమోషన్ కార్యక్రమాలలో యాక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలోనే జబర్దస్త్ వర్ష కిస్సిక్ షో.. కిసిక్ టాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో తన వ్యక్తి గత విషయాల గురించి మాట్లాడారు. మిమ్మల్ని సార్ అని పిలవాలా? లేదంటే బావా అని పిలవాలా? అని వర్ష సిగ్గుపడుతూ అడగడంతో.. 'ఇదేదో బావుందే.. నాకు అన్నీ ఇష్టమే' అంటూ రాజీవ్ కనకాల తెగ మెలికలు తిరిగిపోయాడు. సుమ గారితో విడాకులు తీసుకుంటున్నారు అంటూ వార్తలు వచ్చాయి,నిజమేనా అని ప్రశ్నించగా, దానికి రాజీవ్ సమాధానం చెబుతూ మేము ఎందుకు విడాకులు తీసుకొని విడిపోతాము .ఈ విషయం తెలిసి మేము కూడా ఆశ్చర్యపోయాము. మా పిల్లలు వచ్చి ఎందుకు విడిపోతున్నారు అని అడగడంతో అప్పుడు మా దగ్గర ఎలాంటి సమాధానం లేదంటూ రాజీవ్ అన్నారు. సుమ గారికి మీకు గొడవ జరిగినప్పుడు ముందుగా ఎవరు మాట్లాడతారు అని వర్ష ప్రశ్నించింది. దానికి రాజీవ్ సమాధానం ఇస్తూ.. ఇద్దరిలో ఎవరం గొడవ పడ్డా కూడా ముందు నేనే మాట్లాడాలి. సుమా అంత తొందరగా మాట్లాడదు. చాలా మొండిదని తెలిపారు. నేను ఏదైనా చిలిపి చేష్టలు చేస్తేనే సుమ కూల్ అవుతుందంటూ రాజీవ్ కనకాల అన్నారు. ఇక తన స్నేహితుడు ఎన్టీఆర్ వంట గురించి కూడా ఆసక్తికర కామెంట్స్ చేశాడు రాజీవ్ కనకాల. తారక్ పైనాపిల్ కర్రీ చాలా అద్భుతంగా చేస్తారు. నాకు ఆ కర్రీ అంటే చాలా ఇష్టం.ఆ కర్రీ రెసిపీని యూట్యూబ్‌లో పెట్టమని కూడా చెప్పాను. అప్పుడు ప్రతి ఇంట్లో కూడా అదే కర్రీ చేసుకుంటారు. అంత బాగుంటుంది ఆ కర్రీ అంటూ ఎన్టీఆర్ చేసే పైనాపిల్ కర్రీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు రాజీవ్ కనకాల. ఇక రాజీవ్ కొడుకు రోషన్ హీరోగా చేసిన ఫస్ట్ మూవీలో చాలానే లిప్ లాక్‌లతో పాటు.. రొమాంటిక్ సీన్లు ఉండడం మనం చూశం. అయితే ఆ ముద్దుల సీన్లు చూసినప్పుడు మీకు ఎలా అనిపించింది అని వర్ష అడగడంతో.. వాడి ప్లేస్‌లో నేను ఉంటే బాగుండని అనిపించింది అంటూ చిలిపిగా సమాధానం ఇచ్చాడు రాజీవ్ కనకాల. ఇటీవల విడుదలైన ప్రోమోలో కొన్ని విషయాలు చెప్పడం జరిగింది.ఫుల్ ఎపిసోడ్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.శనివారం రాత్రి ఏడు గంటలకి ఫుల్ ఎపిసోడ్ రానుంది.





OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036